రోడ్డు ప్రమాదంలో కుమారున్ని కోల్పోయిన మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, అజిత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి మహమూద్ అలీ

ఎదిగిన కుమారున్ని కోల్పోవడం బాధాకరం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

మలక్ పేట, మార్చి 9 : ఈ నెల7న ఔటర్ రింగ్ రోడ్డుపై పెద్ద గోల్కొండ తుక్కుగూడ మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో కుమారున్ని కోల్పోయి శోక సంద్రంలో ఉన్న మాజీ కార్పొరేటర్ తీగల సునరితా రెడ్డి, బీఆర్ఎస్ మలక్ పేట నియోజకవర్గ ఇన్‌చార్జి తీగల అజిత్ రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం సలీంనగర్‌లోని వారి నివాసానికి చేరుకున్న కవిత కనిష్క్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఎదిగిన కుమారున్ని కోల్పోవడం తనను తీవ్రంగా కలిసి వేసిందని, ఆ లోటును ఎవరు పూడ్చలేరని, ధైర్యంగా ఉండాలని ఆమె సూచించారు. ఎమ్మెల్సీ కవిత వెంట మాజీ మంత్రి మహమ్మద్ అలీ, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్య జాన్సన్ నాయక్, టీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ఆజాం అలీ, మలక్‌పేట్ సోషల్ మీడియా ఇన్ చార్జి తడకమళ్ళ నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు రాధ, భూమేష్, అభిషేక్, నరేష్ తదితరులు ఉన్నారు.

హుస్సేన్ సాగర్ నీటిలో పడి సెక్యూరిటీ గార్డు మృతి

బేగంపేట్ మార్చి 9 ; లుంబినీ పార్కులో బోటును శుభ్రం చేస్తూ సెక్యూరిటీ గార్డు ప్రమాదవశాత్తు నీటిపడి మృతి చెందాడు. ఈ ఘటన లేక్ సెక్రటరీయేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యూనల్లకుంటకు చెందిన సూరారం యాదగిరి గత ఐదేళ్ల నుంచి లుంబినీ పార్కులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నారు. శనివారం సాయంత్రం బోటును శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు హుస్సేన్ సాగర్ నీటిలో పడిపోయాడు. పార్కు సిబ్బంది సీసీ కెమెరాలను పరిశీలించగా నీళ్లలో పడిపోయినట్లు గుర్తించారు. ఆదివారం సాయంత్రం హుస్సేన్ సాగర్ నీటిలో మృతదేహం తేలియాడుతుండగా లేక్ పోలీసులు వెలికితీశారు. మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి కున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తండ్రి మందలింపుతో కుమార్తె ఆత్మహత్య

బొంరాస్‌పేట్, మార్చి 9 : తండ్రి మందలించడంతో కుమార్తె ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని మహంతీపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ అబ్దుల్ రాహుఫ్ తెలిపిన వివరాల ప్రకారం బొంరాస్‌పేట మండల మంహతీపూర్ గ్రామానికి చెందిన అనిత లాలప్ప దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఆయన కుమార్తె మమత (15) 10వ తరగతి చదువుతుంది. లాలప్ప తన కొడుకు, కుమార్తెతో కలిసి పొలం దగ్గరకు పొలం పనులకు వెళ్లారు.అక్కడ మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కుమార్తెను నీకు ఏమి పని చేయడానికి రాదని మందలించడంతో కుమార్తె అలిగి ఇంటికి వెళ్లింది. ఇంటి దగ్గర తలుపులకు గడియపెట్టి దూలానికి మమత ఉరివేసుకున్న విషయాన్ని కుమారుడు తండ్రికి ఫోన్ ద్వారా తెలియజేశాడు. తలుపులు బద్దలుకొట్టి గదిలోకి వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న కుమార్తెను వెంటనే తాండూరుప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారించినట్లు ఎస్ఐ తెలిపారు. కుమార్తె మృతిపై ఎలాంటి అనుమానాలులేవని తల్లి అనిత ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మ్యూల్ ఖాతాలతో కొత్త పన్నాగం

వాళ్లు టార్గెట్ ప్రైవేటు బ్యాంకులే..
పలువురి పేర్లతో నకిలీ బ్యాంక్ ఖాతాలు
డబ్బు రీకరీలో పోలీసులకు తప్పని కష్టాలు

సిటీబ్యూరో, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ఇటీవల ట్రేడింగ్ పేరుతో హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి నుంచి సైబర్ నేరగాళ్లు రూ.87.50 లక్షలు కొట్టేసిన ఘటన జరిగింది. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేసి గుజరాత్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు పలువురు పేర్లతో నకిలీ బ్యాంక్ ఖాతాలు తెరిచారు. వీటి ద్వారానే విదేశాల్లో ఉన్న సూత్రధారులు బాధితుల నుంచి నగదు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ ఖాతాల ద్వారా రూ.8 కోట్ల లావాదేవీలు జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు.

హైదరాబాద్ కు చెందిన ఓ రిటైర్డ్ ఎంప్లాయీకు ఫేస్‌బుక్ ద్వారా ఫైనాన్షియల్ ట్రేడింగ్‌కు సంబంధించి ఒక రిక్వెస్ట్ వచ్చింది. మొదట 40 వేలు డిపాజిట్ చేస్తే లాభాలు రావడంతో 10 లక్షల రూపాయలు నేరగాళ్లు చెప్పిన వివిధ బ్యాంక్ ఖాతాలలో జమచేశాడు. ఆ తర్వాత నేరగాళ్లు రెస్పాండ్ కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఈ ఖాతాలకు సంబంధించి పోలీసులు దర్యాప్తు చేసినప్పుడు అవి నకిలీ పేర్లతో ఖాతాలు ఉన్నట్లు గుర్తించారు.

వివిధ రకాల పేర్లతో అధికలాభాలు ఇస్తామంటూ నేరగాళ్లు ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడుతూనే ఉన్నారు. అయితే ఈ నేరాలతో దోచుకున్న సొమ్ము ను ట్రాన్స్‌ఫర్ చేయడానికి సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలే కీలకంగా మారాయి. ఒకవైపు బాధితులు తమ డబ్బులను జమ చేసిన ఖాతాలు నకిలీ పేర్లతో ఉంటే మరోవైపు నేరగాళ్లు తాము చేసే నేరాలలో కాజేసిన సొమ్మును పలు బ్యాంక్ అకౌంట్లకు ట్రాన్స్‌ఫర్ చేసి, అవకాశం ఉన్నచోట విత్ డ్రా చేసుకుంటున్నారు. కొంత మంది బ్యాంక్ సిబ్బంది సైబర్ నేరగాళ్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి నిబంధనలను నీళ్లకొదిలి నకిలీ పత్రాలతో బ్యాంక్ ఖాతాలు తెరిచేందుకు సహకరిస్తున్నారు. దీంతో ఆ అకౌంట్స్‌కు బాధితులు ట్రాన్స్‌ఫర్ చేసిన సొమ్ము రికవరీ చేయడం పోలీసులకు కష్టమవుతోంది.

మ్యూల్ ఖాతాలతో కొత్త పన్నాగం..!

తమ పని పూర్తి చేసుకోవడానికి సైబర్ నేరగాళ్లు మ్యూల్ ఖాతాలతో కొత్త పన్నాగం వేసి డబ్బులు సులువుగా కొట్టేస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో రెండు రకాల అకౌంట్స్ ఉండగా ఒకటి సేవింగ్స్, మరొకటి కరెంట్. ఈ కరెంట్ ఖాతాలపైనే నేరగాళ్లు దృష్టిపెడుతున్నారు. బ్యాంకులు పర్సనల్ వెరిఫికేషన్ లేకుండా కరెంట్ ఖాతాను తెరుస్తుండడంతో సైబర్ నేరగాళ్లకు అనుకూలమవుతోంది. మరోవైపు కేవైసీ పూర్తయిన బ్యాంకు ఖాతాలు సైబర్ నేరగాళ్లకు ఎక్కువగా ఉపయోగపడుతున్నాయి. అలాంటి ఖాతాలను గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యాప్‌ల ద్వారా వెంటనే వాడుకునే అవకాశం ఉండడంతో సైబర్ నేరగాళ్లకు ఇవి వరంగా మారుతున్నాయి. ఇందులో ఎక్కువగా కొటక్ మహీంద్ర, యాక్సిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ బ్యాంకులున్నాయి. నేరగాళ్లు ఈ ఐదు బ్యాంకుల ద్వారా 62శాతం లావాదేవీలు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

డేటా ప్రొటెక్షన్ యాక్ట్ ఏమైంది..!

బ్యాంక్ ఖాతాలు తెరవడానికి అవసరమైన పర్సనల్ డేటా సైబర్ నేరగాళ్లకు చిక్కుతోంది. ప్రజలకు చెందిన ఫోన్‌నెంబర్లు, సిమ్‌కార్డులు, బ్యాంక్ ఖాతాలు నేరగాళ్ల చేతికి పోవడంతో నేరాల సంఖ్య పెరుగుతోంది. ఒడిశా, వెస్ట్‌బెంగాల్, ఈశాన్యరాష్ట్రాల నుంచి సిమ్ కార్డులు కొనుగోలు చేసి వాటి ద్వారా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. ఇందు కోసం సిబ్బందికి సైబర్ క్రైమ్‌లో శిక్షణ ఇవ్వాలని బ్యాంకులకు సూచిస్తున్నామని పోలీసులు తెలిపారు.

వాంతులు, విరేచనాలతో అస్వస్థత

కుంట్లూరులోని ఓ కార్పొరేట్ ఐఐటీ క్యాంపస్‌లో ఘటన

పెద్దఅంబర్‌పేట, మార్చి 9 : కుంట్లూరులోని ఓ కార్పొరేట్ ఐఐటీ క్యాంపస్‌లో ఆదివారం ఉదయం టిఫిన్ తిన్న తర్వాత దాదాపుగా 70 మంది విద్యార్థినులకు కడుపునొప్పి, వాంతులు, విరేచనాలతో ఫుడ్ పాయిజన్ జరిగి అస్వస్థతకు గురయ్యారు. అప్రమత్తమైన క్యాంపస్ ప్రతినిధులు కొబ్బరి బొండాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో వైద్యులను క్యాంపస్‌కు రప్పించి వైద్య సేవలు అందించినట్టు తెలుస్తున్నది. తీవ్ర అస్వస్థతకు గురైన పలువురు విద్యార్థినులను హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందించినట్టు సమాచారం. హయత్‌నగర్ సీఐ నాగరాజుగౌడ్ ఆ క్యాంపస్‌కు వెళ్లి విచారించారు. స్థానిక విలేకరులతో కలిసి కాలేజీలోని తరగతి గదుల్లో చదువుతున్న విద్యార్థినులను ఆరా తీశారు. 70 మందికిపైగా విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయినట్లు విద్యార్థినులు స్వయంగా చెప్పడం గమనార్హం. పిల్లలకు ఫుడ్ పాయిజన్ జరిగినా తమను కాలేజీ లోపలికి అనుమతించడంలేదని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేశారు. అదేవిధంగా తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడలో ఉన్న ఓ కార్పొరేట్ క్యాంపస్‌లోనూ శనివారం రాత్రి పదుల సంఖ్యలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయినట్టు తెలుస్తున్నది. అస్వస్థతకు గురైన విద్యార్థులను మెరుగైన చికిత్స కోసం దవాఖానకు తరలించినట్టు తెలుస్తున్నది.

అశ్రునయనాల నడుమ అంత్యక్రియలు

కేశంపేట, మార్చి 9: అమెరికాలో దుండగులు జరిపిన కాల్పుల్లో ఈ నెల 5న మృత్యువాత పడ్డ గంప ప్రవీణ్‌కు కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు పలికారు. అమెరికా నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం తెల్లవారుజామున వచ్చిన గంప ప్రవీణ్ పార్థివదేహాన్ని భారత రాయబార కార్యాలయ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శంషాబాద్ నుంచి నేరుగా కేశంపేట మండల కేంద్రానికి తరలించి ప్రవీణ్ నివాసంలో కుటుంబ సభ్యుల సందర్శనార్థం కొద్దిసేపు ఉంచారు. కేశంపేట మాజీ సర్పంచ్ తలసాని వెంకట్‌రెడ్డి, పాలమూరు చారిట్రబుల్ ట్రస్ట్ అధినేత విష్ణువర్ధన్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాళులర్పించారు.

ప్రాణం తీసిన ఫొటో షూట్ ..

క్వారీ గుంతలో పడి యువకుడి గల్లంతు
జవహర్‌నగర్‌లో విషాదం

ఎతిన్ నాయుడు(ఫైల్)

జవహర్‌నగర్, మార్చి 9: జవహర్‌నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఫొటో షూట్ కోసం సరదాగా మల్కారం గుట్టలకు వచ్చిన నలుగురు యువకుల్లో ఓ యువకుడు క్వారీ గుంతలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని మల్కారం గుట్టలకు సమీపంలో భారీ క్వారీ గుంత ఉండటంతో సికింద్రాబాద్ తిరుమలగిరి ప్రాంతానికి చెందిన ఎతిన్ నాయుడు (20) మరో ముగ్గురు మిత్రులతో కలిసి సరదాగా మల్కారం గుట్టలపైన ఫొటోషూట్‌కు వచ్చారు. ఎతిన్ నాయుడు సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఆదివారం కావడంతో సరదాగా స్నేహితులతో కలిసి జవహర్‌నగర్‌లోని మల్కారం గుట్టలపైన ఫొటో షూట్ తీసుకుందామని ఆనందతో వచ్చారు. గుట్టలపైన ఎతిన్ నాయుడు రీల్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడ్డాడు. ఈత రాకపోవడంతో ఎతిన్ నాయుడు నీటిలో మునిగి గల్లంతయ్యాడు. వెంటనే స్నేహితులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గజ ఈతగాళ్లు, డీఆర్ఎఫ్ బృందాల సాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం రాత్రి కావడంతో మృతదేహాన్ని వెలికితీయడానికి సాధ్యం కాలేదు. ఈ విషయమై పోలీసులను వివరణకోరగా ఫిర్యాదు అందలేదని తెలిపారు.

నాగారంలో భారీ చోరీ

బంగారం, వెండి, నగదు అపహరణ

కీసర, మార్చి 9; నాగారం మున్సిపాల్టీ పరిధిలోని ఓల్డ్ నాగారంలోని ఇంట్లో దొంగలు పడి బంగారం, వెండి, నగదును దోచుకెళ్లిన సంఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం.. నాగారంలో ఉండే కొప్పుల ప్రదీప్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి ఈ నెల 8న ఇంటికి తాళం వేసి బీబీనగర్‌లోని పడమటి సోమవారం శివాలయానికి వెళ్లారు. తిరిగి ఆదివారం ఇంటికి వచ్చారు. ఇంటికి తాళం పగులగొట్టి ఇంట్లోని బీరువాల్లో ఉన్న 16 తులాల బంగారం, 45 తులాల వెండి వస్తువులు, రూ. 20వేల నగదును దోచుకెళ్లారు. ఈ విషయం ప్రదీప్‌కుమార్ వెంటనే కీసర పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, మార్చి 9 ఔటర్‌రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన మహబూబ్ అలీ కుటుంబం బతుకుదెరువు కోసం వచ్చి శంషాబాద్‌లోని రాజీవ్‌గృహకల్పలో అద్దెకు ఉంటున్నారు. శనివారం సయ్యద్ మహబూబ్ అలీ(54) తనకు పని ఉందిని ఇంట్లో చెప్పిన షాద్‌నగర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి రాలేదు. రాత్రి సమయంలో కుటుంబ సభ్యులకు ఔటర్‌రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో మృతి చెందిన్నట్లు ఫోన్ ద్వారా సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

రేషన్ బియ్యం లారీని స్వాధీనం చేసుకున్న పోలీసులు

శామీర్ పేట్, మార్చి 9: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. నందిగామకు చెందిన డ్రైవర్ ఎస్ కే సర్ధార్, క్లినర్ చంద్రంలు దాదాపు 25 టన్నుల రేషన్ బియ్యాన్ని ఆటోనగర్ మలక్ పేట్ నుండి సిద్దిపేట్‌కు తరలిస్తుండగా ఎస్ఓటీ పోలీస్ లు శామీర్ పేట్ ఓఆర్ఆర్ టోల్ గేట్ వద్ద పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మందుబాబులపై పోలీసుల కొరడా

ఒకే రోజు 478 మందిపై కేసులు

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న మాదాపూర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణగౌడ్

సిటీబ్యూరో, మార్చి 9 (నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న మందుబాబులపై కొరడా జులిపిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో ఒకే రోజు 478మందిపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేశారు. పట్టుబడిన 478వారిలో 388 మంది ద్విచక్ర వాహనదారులే ఉండడం గమనార్హం. కాగా 17మంది త్రిచక్రవాహనదారులు, 70 మంది నాలుగు చక్రాల వాహనదారులు, ముగ్గురు భారీ వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వాహనదారులందరిని న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు తెలిపారు.

గుడిలో శివపార్వతులు మాయం

వినాయక టెంపుల్లో పంచలోహ విగ్రహాలు చోరీ
దేవాలయం ఈఓ పోలీసులకు ఫిర్యాదు .. కేసు నమోదు

వెంగళరావునగర్, మార్చి 9 : గర్భగుడిలోని శివపార్వతుల్ని దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన ఎస్ఆర్‌నగర్ పోలీసుస్టేషన్ పరిధిలో గురుమూర్తినగర్ లోని శ్రీ వినాయక టెంపుల్లో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం .. ఎస్ఆర్‌నగర్ సమీపంలోని గురుమూర్తినగర్ లో శ్రీ వినాయక టెంపుల్ ఉంది. రోజు మాదిరిగానే ఆలయ అర్చకుడు నవీన్ కుమార్ పూజ చేసేందుకు గుడి తలుపులు తెరిచారు. గర్భగుడిలోని శివుడు, పార్వతి పంచలోహ విగ్రహాలు కనిపించలేదు. దొంగలు గుళ్లో జొరబడి శివపార్వతుల పంచ లోహ విగ్రహాలు అపహరించుకెళ్లారని ఆలయ ఈఓ ఎస్ నరేందర్ రెడ్డి గ్రహించి ఎస్ఆర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్ లను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

మృతి చెందిన వెంకట సాయి ప్రీతి

హయత్ నగర్ , మార్చి 9: పరీక్షల భయంతో ఇంటర్ విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. పల్నాడు జిల్లా, సావల్య పురం మండలం, గంటవారిపాలెంకు చెందిన కర్ణ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులతో కలిసి హయత్ నగర్ లోని లెక్చరర్స్ కాలనీ నివాసముంటున్నారు. ఆయన కుమార్తె కర్ణ వెంకటసాయి ప్రీతి(17), ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇంటర్ పరీక్షల భయాందోళనకు గురైన వెంకట సాయి ప్రీతి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8074500886. NT-327477

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

EDUCATION

★Graduate Marine Engineer (GME) One Year Residential DG Shipping. Placement Assured. Elig: B.Tech (Mech). RLINS Madurai. Contact for Admissions: 9848510223. NT-09463

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-329213

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్. NT-330701

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

BUSINESS

★Loans for Business, Corporate and Individual (Secured, Unsecured, Fund Based and Non-Fund Based). We also clear the CIBIL issues. www.scorescape.in, Mobile: 7416246847. NT-09461

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. NT-327481

RENTAL

★Luxurious 2550 Sft. 3BHK Fully Furnished Flat for Rent @ Rd.No. 36, Near Metro Piller 1679, Jubilee Hills, 4 A/Cs, 4 Geysers, 2 Car Parkings. Ph: 9246157358, 9908768148. NT-330582

CHANGE OF NAME

★I, Fuhar Arya Choudhury W/o. Pvs Koundinya Tarun R/o 6-157, Sri Lalitha Nagar Colony, Jillelguda, Hyderabad 500097 have changed my name to Nandury Arya. NT-41756]

★I, A Pareeshti Rao, R/o B-330, Janapriya Arcadia, Kowkoor, Sec-bad, 500010, T.G, have changed my name from A Pareeshti, Pareeshti Aravind to A Pareeshti Rao, vide affidavit dt.9-3-2025 NT-330710

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సంప్రదించిన వెంటనే "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌తో ప్రకటన ఇవ్వగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" పత్రికా కార్యాలయం, H.No.2-4-462, 127, 8 & 9, Krishnagunam, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, పంజాగుట్ట : 9182777126
B.N.రెడ్డి నగర్, పంజాగుట్ట : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

జూబ్లీహిల్స్‌లో భారీ దొంగతనం

పనిమనుషులపై పోలీసులకు ఫిర్యాదు

బంజారాహిల్స్, మార్చి 9: జూబ్లీహిల్స్ లో వ్యాపారి ఇంట్లో భారీ దొంగతనం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ నివాసం ఉంటున్న వ్యాపారి జీవి శేఖర్ రెడ్డి కుటుంబంతో కలిసి వివాహ వేడుకల కోసం సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులకు చెందిన బంగారు ఆభరణాలు గదిలో కనిపించలేదు. డ్రెస్సింగ్ టేబుల్ తాళాలు కూడా కనిపించలేదు. దీంతో తాళం పగులగొట్టి లోపల ఉన్న ఆభరణాలను పరిశీలించగా 11 గ్రాముల బంగారు గొలుసు 1.2 క్యారెట్ వజ్రాలతో చెవి రింగులతో పాటు పలు ఆభరణాలు కనిపించలేదు. వీటితోపాటు రూ 7.5 లక్షల నగదు మాయమైనట్లు గుర్తించారు. తమ ఇంట్లో పని చేసే హసీనా, వహీదా, అనూష అనే పనిమనుషులు ఆభరణాలను దొంగిలించి ఉంటారని బాధితుడు శేఖర్ రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

మహిళ మృతికి కారణమైన ముగ్గురి రిమాండ్

ఆమనగల్లు, మార్చి 9: మహిళ మృతికి కారణమైన ముగ్గురిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించిన ఘటన ఆమనగల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఎస్ఐ వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పులిగోనిపల్లి తండాకు చెందిన బుజ్జి కూతురు ఇటీవల ప్రేమ వివాహం చేసుకున్నది. కూతురు వివాహానికి పక్కింటికి చెందిన బాణావత్ దేవి కుటుంబ సభ్యులే కారణమని నిందిస్తూ.... బుజ్జి తరుచూ వారితో గొడవలు జరిగేవి. దీంతో మనోవేదనకు గురైన దేవి శుక్రవారం ఇంట్లో పురుగుల మందు సేవించి ఆత్మహత్మాయత్నం చేసిందని ఎస్ఐ తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే దేవిని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ ఆమె శనివారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. దేవి మృతికి కారణమైన బుజ్జి, జెన్నీ, తార్యాను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

8 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

ఆదిబట్ల, మార్చి 9: పేకాట స్థావరంపై ఎస్ఓటీ మహేశ్వరం పోలీసుల సహకారంతో ఆదిబట్ల పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి 8 మంది పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసిన ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తుర్కయాంజాల్ బ్రాహ్మణపల్లి రోడ్డుగణేశ్‌నగర్ కాలనీ పరిధిలో ఓ ఇంటిలో పేకాట ఆడుతున్నారని సమాచార